01 page 7_01 page 7.qxd 06-03-2026 PM 11:07 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
7 మార్చి 2026 శనివారం పేజీలు 4

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన.. ఎమ్మెల్యే కోట్ల

డోన్ మార్చి 6 ప్రభాతవార్త :
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 9వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు గ్రామంలో రాజాముద్రతో నూతనంగా ఏర్పాటు చేసిన పాస్ పుస్తకాలు రైతులకు అందజేయడానికి వస్తున్న చంద్రబాబునాయుడు కి ఘన స్వాగతం పలకడానికి సభ ఏర్పాట్లను శుక్రవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియ జిల్లా ఎస్పీ సునీల్ షరానా జాయింట్ కలెక్టర్ కార్తీక్ డిఎస్పి పి శ్రీనివాసులు ఆర్డిఓ నరసింహులు పరిశీలించారు ఎటువంటి చిన్న సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు హేలీ ఫేడ్ ప్రాంగణంలో డాగ్స్ ద్వారా పరిశీలించారు డోన్ కు సుమారు 30 కిలోమీటర్లు దూరంలో ఈ గ్రామం ఉండటం వల్ల పొలాలలోనే అన్ని ఏర్పాట్లను చేసినట్లు పేర్కొన్నారు దాదాపు 3,000 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు సీఎం సభకు వచ్చిన ప్రజలకు ఎటువంటి సమస్య రాకుండా చూడాలని వచ్చిన ప్రజలకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు ఏర్పాట్లలో భాగంగా నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి అన్ని వివిధ శాఖల అధికారులు కార్యక్రమాలకు వస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నషా ముక్తభారతను ప్రారంభించిన.. పీఠాధిపతి

మంత్రాలయం 6టౌన్ ప్రభాతవార్త :
పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శుక్రవారం హెచ్.హెచ్. శ్రీ స్వామీజీ రైచూర్‌ను సందర్శించి, డ్రగ్స్ రహిత భారతదేశాన్ని సృష్టించే లక్ష్యంతో "నషా ముక్త భారత" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రాజీవ్ గాంధీ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం, కర్నాటక, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఇండియా సహకారంతో నిర్వహించాయి. హెచ్.హెచ్. శ్రీ స్వామీజీ ర్యాలీకి నేతృత్వం వహించారు. భాగస్వాములతో కలిసి నడిచారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు మాట్లాడుతూ నేటి యువతలు విద్యకు దూరమై భక్తి భావముకు దూరమై దుర అలవాట్లకు లోనై, చెడిపోతున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భారతదేశ హిందూ సాంప్రదాయానికి నిలయం డ్రగ్స్ లేని సమాజం ప్రతి ఒక్కరు ఆశించాలని డ్రగ్స్ వల్ల ఎన్నో జీవితాలు బలి ఐ కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డ్రగ్స్ లేని సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు, అలాగే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు ఏమి చేస్తున్నారు ఏమి చదువుతున్నారని గ్రహించాలని వారు కోరారు, మరియు ఆయన మాటలతోమరియు ఆశీర్వాదాలతో వారిని ప్రేరేపించారు. అనంతరం పెద్ద సంఖ్యలో వైద్యులు, మెడికల్ విద్యార్థులు మరియు రాయ్‌చూర్ ప్రజలు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు, ఇది యువతకు మరియు ప్రజలకు డ్రగ్ వాడకం యొక్క హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సంస్థ ముందుకు వెళుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

త్రాగునీటి పరీక్షలు.. తప్పనిసరి..!

: 15 రోజులకు ఒకసారి నీటి నమూనాల సేకరణకు ఆదేశాలు
: సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి
: శానిటేషన్, డ్రైనేజీ, డిసిన్ఫెక్షన్ చర్యలు చేపట్టాలి

విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో నీటి నమూనాలను ప్రతి 15 రోజులకు ఒకసారి సేకరించి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన జిల్లా స్థాయి జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..

కర్నూలు, మార్చి 06, ప్రభాతవార్త :
ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు జ్వరం వంటి లక్షణాలు కన్పించినప్పుడు వెంటనే ఇంటికి పంపకుండా ముందుగా ఆసుపత్రికి తరలించి పరీక్షలు చేయించాలని సూచించారు. అనంతరం వైద్యుల సూచనల మేరకు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు యాప్‌లో కేసుల వివరాలను దాచకుండా నమోదుచేయాలని స్పష్టం చేశారు. కేసుల సంఖ్య నిజంగా నమోదు చేసినప్పుడే పరిస్థితి తీవ్రత అర్థమై తగిన చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హాస్టళ్లలో మిడ్‌డే మీల్స్ లేదా ఇతర సౌకర్యాల్లో లోపాలు ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్ పరిధిలో శానిటేషన్, డ్రైనేజీ, బుష్ క్లియరెన్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేసి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలానికి ముందే జూన్‌లోపు అన్ని కాలువలను డీసిల్టేషన్ చేయాలని డిపిఓకు ఆదేశించారు. దోమల నివారణకు చర్యలు చేపట్టి మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని హాస్టళ్లలో డిసిన్ఫెక్షన్ కార్యక్రమాలు నిర్వహించాలని సంక్షేమ అధికారులకు సూచించారు. హాస్టళ్లలో కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేయడంతో పాటు ఎలుకల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్‌వో ప్లాంట్లు, మరుగుదొడ్ల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాలను వెంటనే పంపించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈకు ఆదేశం చారు. టాయిలెట్ల నిర్మాణంలో సెప్టిక్ ట్యాంకులు సక్రమంగా ఉండేలా మానుకోవాలని చెప్పారు. కర్నూలు మెడికల్ కళాశాలలో గర్ల్స్ హాస్టల్‌లో పెండింగ్‌లో ఉన్న మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లోనే కాకుండా ఓవర్ హెడ్ ట్యాంకుల నీటి నమూనాలను కూడా ప్రతి 15 రోజులకు ఒకసారి సేకరించి పరీక్షించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిపిఓలకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ భాస్కర్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలతో భవిష్యత్.. అంధకారం

- తహసీల్దార్ సుదర్శనం, ఎంపీడీఓ జ్యోతి, సీఐ వేణుగోపాల్

దేవనకొండ, మార్చి 06, ప్రభాతవార్త:
బాల్య వివాహాలతో భవిష్యత్ అంధకారమవుతుందని తహసీల్దార్ సుదర్శనం, ఎంపీడీఓ జ్యోతి, సీఐ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం దేవనకొండలో బాల్యవివాహాలపై ఆశావర్కర్లు, వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఆడ పిల్లలను చదువుకు దూరం చేయడం వల్ల బాల్య వివాహాలు ఎక్కువ అవుతున్నాయని, చిన్న వయస్సులోనే గర్భం దాల్చితే పిల్లలు లోపాలతో పుడతారన్నారు. అలాగే జీవితంలో చాలా సమస్యలు ఎదుర్కొంటారన్నారు. ప్రతి గ్రామంలో బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రాజశేఖర్, ఆకుల వీరేష్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

- అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్ బాబు

నంద్యాల, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధిః
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఏపీ డిజిపి హరిష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులతో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని గురురాజ, బాష్యం, నలంద, చైతన్య మొదలగు స్కూల్ విద్యార్థులను ఆహ్వానించి వారికి పోలీస్ వారు ప్రతిరోజు వారి విధుల్లో భాగంగా ఉపయోగించే ఆయుధాలను వాటి పనితీరు గురించి విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ 2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నంద్యాల జిల్లా పోలీస్ అవరణలో ఓపెన్ హౌస్ (ఆయుధాల ప్రదర్శన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మహిళలు, చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాలు, కొత్త చట్టాలు ముఖ్యంగా ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు మాదకద్రవ్యాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ క్రైం నేరాలపై సంబంధిత అధికారులు వారి సిబ్బంది సహాయంతో విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైం నేరాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్తించి వివరించడంతో పాటు సైబర్ క్రైం నేరగాళ్ళ చేతిలో మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా పోలీస్ ఇన్‌స్పెక్టర్‌జయరాం రిజర్వు ఇన్‌స్పెక్టర్ మంజునాథ్, ఆర్ఎస్ఐ ఉమా మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు ఏఆర్ సిబ్బంది మహిళా పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుధాల ప్రదర్శనతో.. విద్యార్థులకు అవగాహన

: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు
: పోలీసు కార్యాలయంలో ఆయుధాల ప్రదర్శన

కర్నూలు, మార్చి 06, ప్రభాతవార్త :
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా కర్నూలు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు ఆయుధాల ప్రదర్శన నిర్వహించి, ఆయుధాల వినియోగం, వాటి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో కూడా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి, పోలీసు వ్యవస్థ పనితీరు గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. మహిళల భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న చర్యలు, శక్తి యాప్, శక్తి టీమ్ వాట్సాప్ నెంబర్ 7993485111, పోలీసు హెల్ప్‌లైన్ డయల్ 112, మహిళల భద్రత హెల్ప్‌లైన్ 181, చైల్డ్ లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 వంటి సేవల గురించి తెలియజేశారు. డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, బైనాక్యులర్ వినియోగం గురించి కూడా ప్రదర్శన ద్వారా విద్యార్థులకు చూపించారు. అనంతరం విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, పోలీసు విధులు మరియు నిర్వహణ గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ విజయలక్ష్మి, ఆర్ఐ జావేద్, ఎస్సైలు శ్రీనివాస్, గోపినాథ్, తిమ్మయ్య, ఎన్‌సీసీ విద్యార్థులు, నారాయణ, సిరాక్, సర్వేపల్లి రాధాకృష్ణ పాఠశాలల విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌ను.. అరికట్టాలి

అనుమతులు పారదర్శకంగా.. మంజూరు చేయాలి

కర్నూలు, మార్చి 06, ప్రభాతవార్త :
జిల్లాలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడంతో పాటు మైనింగ్‌కు సంబంధించిన అనుమతులను నిబంధనల ప్రకారం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖకు సంబంధించిన అంశాలపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ, మైనింగ్, అటవీ, పోలీస్ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహజ వనరులను సంరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లయితే వెంటనే గుర్తించి అడ్డుకోవాలని సూచించారు. ఇందుకు రెవెన్యూ, మైనింగ్, అటవీ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. మైనింగ్ అనుమతుల మంజూరు ప్రక్రియలో పారదర్శకత, వేగం ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారికి మాత్రమే అనుమతులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ డివ్యూటీ డైరెక్టర్ జి. వెంకటేశ్వర్లు, అటవీ శాఖ అధికారి తేజస్వీ, తహశీల్దార్లు వెంకట లక్ష్మి, ఉసేన్ సాహెబ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన బిసి రాజారెడ్డి

: నందివర్గంలో ఘనంగా శ్రీ అల్లా బకాష్ మియ్యా ఉరుసు ముఖ్యఅతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి

బనగానపల్లె మార్చి 6 ప్రభాతవార్త :
మండలం లోని నందివర్గం గ్రామంలో శ్రీ అల్లా బకాష్ మియ్యా గారి ఉరుసు సంద ర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ప్రారంభించారు. నందివర్గం గ్రామంలో ఈనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు శ్రీ అల్లా బకాష్ మియ్యా గారి ఉరుసు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం 6 పండ్ల విభాగానికి సంబంధించి బండలాగుడు పోటీలను ఏర్పాటు చేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన బిసి రాజారెడ్డికి టిడిపి నాయకుడు, మాజీ సర్పంచ్ ఉమామహేశ్వరరావు ఆధ్వ ర్యంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బిసి రాజారెడ్డి శ్రీ అల్లా బకాష్ మియ్యా గారి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి రాజా రెడ్డి మాట్లాడుతూ... బండలాగుడు పోటీలు వృషభరాజ్యముల పౌరుషానికి ప్రతీక అన్నారు. మన రాయలసీమ ప్రాంతంలో రైతు సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసే బండలాగుడు పోటీలను తిలకించేందుకు రైతులు ప్రజలు ఎంతో ఆసక్తి కనబరు స్తారన్నారు. ఉరుసు సందర్భంగా ఈ పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. అనంతరం నిర్వాహకులు బిసి రాజారెడ్డికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. బండలాగుడు పోటీలో మొత్తం 12 ఎడ్ల జతలు పాల్గొ న్నాయని , విజేతలుగా నిలిచిన ఎడ్ల జతల కు మొదటి బహుమతి కింద రూ.50,000 , రెండో బహుమతి రూ.40,000, మూడో బహుమతి రూ.30,000, నాలుగో బహుమతి రూ.25000, ఐదవ బహుమతి రూ.20000 చొప్పున అందజేయ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుండెపోటుతో కూలి మృతి

- బతుకు దెరువుకై వలస వెళ్తుండగా ఘటన..

ఆదోనిలీగల్, మార్చి 06, ప్రభాతవార్త:
రోజువారి కూలీ చేసే ఓ వ్యక్తి ఇతర ప్రాంతాలకు కూలీ పని కోసం వెళ్తూ గుండెపోటుకు గురైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఆదోని రైల్వే ఆర్పీఎఫ్ ఏఎస్ఐ ఎన్.రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల మేరకు మండలకేంద్రమైన కోసిగిలో వాల్మీకి నగర్‌కు చెందిన వెంకన్న కుమారుడు చిన్న ఈరన్న(42) శుక్రవారం కూలీ పనుల నిమిత్తం కోసిగి నుంచి రాయచూరుకు రైలు నంబర్ 16381ల నాందేడ్ రైలులో రాయచూరుకు వెళ్తు న్నాడు. మంత్రాలయంకు సమీ పంలో వెళ్తుండగా రైలులోనే గుండెపోటుకు గురై కుప్ప కూలిపడిపోయాడు. గమనించిన తోటి కూలీలు అతడిని చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలిస్తుండగా కుప్పగల్లు సమీపంలో మృతి చెందినట్లు తెలిసింది. తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చికిత్సలు చేయగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. సదరు వ్యక్తి బేల్దారి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడి కి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించారు.

వైయస్సార్సీపీకి.. విధేయుడుగా ఉంటా..

: వైయస్ఆర్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి.

ఆవుకు మార్చి 6 ప్రభాతవార్త:
వైయస్ఆర్సీపీకి విధేయుడుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చల్లా ప్రజాభవన్ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న విషయాన్ని గ్రహించి నాపై మరింత నమ్మకంతో కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం బాధ్యతలు అప్పగించి నందుకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ పార్టీలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఉన్న తనకు ఇప్పుడు కర్నూలు అసెంబ్లీ పరిశీలకునిగా మరో కీలక బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. తనపై పార్టీ అధ్యక్షుడు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంలోని సీనియర్ నాయకులను సమన్వయం చేసుకుంటూ రాబోయే ఎన్నికల్లో వైయస్ ఆర్సీపీ పార్టీని గద్దెనెక్కించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో ప్రజ లకు అందిన లబ్ధిని, చేసిన సంక్షేమాన్ని ప్రతి ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి వివరిస్తూ మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా క్రీడలు సద్వినియోగం చేసుకోండి

: శ్రీశైలం ఎమ్మెల్యే.శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలు: పఠాన్.నాగూర్ ఖాన్

ఆత్మకూరు, మార్చి 6, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కె వి కే స్టేడియంలో ఈనెల 8వ తేదీ ఆదివారం మహిళలకు క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ కోశాధికారి పఠాన్.నాగూర్ ఖాన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మెప్మో కార్యాలయంలో మహిళా క్రీడల వాల్ పోస్టర్లను విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల సాధికారతే లక్ష్యంగా అన్ని రంగాల్లో మహిళలు సమానంగా ఉండాలనే ధ్యేయంతో మన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే గబుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు క్రీడలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు కేవీకే స్టేడియం లో మహిళల కోసం క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని కోటేశ్వరమ్మ,సెర్ప్ అధికారులు పుల్లయ్య,కాశీశ్వరుడు, మెప్మా టీఎంసీ వెంకటేశ్వర్లుతో కలిసి కరపత్రం విడుదల చెయ్యడం జరిగింది. మహిళల కోసం తొక్కుడు బిళ్ళ,స్కిప్పింగ్,మ్యూజికల్ చైర్స్,తాడు ఆట,లెమన్ స్పూన్ లాంటి క్రీడలను నిర్వహించి గెలుపొందిన వారికి మెమెంటో మరియు మెడల్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు.దాదాపు గా ఈ కార్యక్రమంలో 400 మంది మహిళలు హాజరు కావచ్చని తెలిపారు. ఐసిడిఎస్ ,సెర్ప్ ,మెప్మా అధికారులు మాట్లాడుతూ మహిళల కోసం ఎమ్మెల్యే.బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందించదగ్గ విషయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ప్రతిరోజూ ప్రతి ఒక్కరు వ్యాయామం తో పాటు నడక కూడా చెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారిని కోటేశ్వరమ్మ,సెర్ప్ అధికారులు మున్సిపల్ మేనేజర్ నాయక్ ,ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ,ఆత్మకూర్ పట్టణ టీడీపీ మహిళ అధ్యక్షురాలు సరోజమ్మ,తదితరులు పాల్గొన్నారు

బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

బనగానపల్లె, మార్చి 6, ప్రభాతవార్త: బాల్య వివాహ భక్తుభారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నందవరం గ్రామ సచివాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ డి. లక్ష్మీ దేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహం చట్టరీత్యా నేరమని తెలిపారు. చిన్న వయసులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్యాభ్యాసం ఆగిపోవడం మాత్రమే కాకుండా వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు. అంతేకాకుండా బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యానికి కూడా హానికరమని, పలు ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ సమస్యపై అప్రమత్తంగా ఉండి బాల్య వివాహాలను అరికట్టేందుకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం అవుట్‌రీచ్ వర్కర్ సునంద కుమారి మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఎదురైనా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, వీఆర్వో, రామకృష్ణ పంచాయతీ సెక్రెటరీ మహేష్ అంగన్వాడి సూపర్వైజర్ పద్మవతి అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ఉద్యోగ మేళ..

బనగానపల్లె, మార్చి 6 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల మార్చి 9వ తేదీ (సోమవారం) న మెగా ఉద్యోగ మేళ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లలిత మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మరియు విద్యార్థులను ఉద్యోగ రంగానికి పరిచయం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జవహర్ జ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా ఉద్యోగ మేళలో పలు ప్రముఖ సంస్థలు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పేటీఎం, 2050 హెల్త్ కేర్, యమహా మరియు టాటా సంస్థలకు చెందిన ఈఎంఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వంటి సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యోగ మేళ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడమే కాకుండా వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుందని కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ తెలిపారు. ప్రస్తుతం చదువు పూర్తి చేసిన అనేక మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం వారికి మంచి అవకాశంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ మరియు డిగ్రీ పూర్తి చేసిన లేదా చదువుతున్న అభ్యర్థులు ఈ మెగా ఉద్యోగ మేళలో పాల్గొనవచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, జీవన వివరాలు (బయోడేటా) మరియు అవసరమైన పత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అభ్యర్థులకు సంస్థల ప్రతినిధులు ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత ఉన్న వారిని ఎంపిక చేసే అవకాశం ఉందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు. బనగానపల్లె మరియు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉద్యోగ మేళను విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాల కోసం శ్రీ ఉమాశంకర్ (ఫోన్ నంబర్: 8465067538) ను సంప్రదించవచ్చని తెలిపారు.

ఎస్సై మారుతిని కలిసిన టిడిపి నాయకులు..

పెద్దకడబూరు, మార్చి 6, ప్రభాతవార్త : పెద్దకడూరు మండల ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మారుతిని టిడిపి సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న విజయ్ కుమార్ హనుమంత రెడ్డి మునెప్ప సత్య అంజి వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు ఎస్సై మారుతిని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు ఎస్సై కు టిడిపి నాయకులు శాలువా పూలమాలలు వేసి సన్మానించారు సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలకు కాపాడే విషయంలో పోలీసులకు అందరూ సహకరించాలని అసాంఘిక కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు అందరి సహకారంతో మండలంలో అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. ఆయా గ్రామాల టిడిపి నాయకులు నాగేష్ నరసయ్య రామాంజనేయులు ఈరన్న సొంటెన్న యోహాన్ జయరాజు వెంకటేష్ పాల్గొన్నారు

ఏసేపు ను పరామర్శించిన టిడిపి నాయకులు..

పెద్దకడబూరు మార్చ్ 6, ప్రభాతవార్త : తర్వాత మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన టిడిపి నేత జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బొగ్గుల కోడిగుడ్ల ఏసేపు ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడ్డారు శుక్రవారం టిడిపి నాయకులు బసలదొడ్డి ఈరన్న హనుమంత రెడ్డి విజయ్ కుమార్ మునెప్ప అంజి సంజీవయ్య నర్సిరెడ్డి సత్య రామాంజనేయులు నరసయ్య సొంటన్న జయరాజు తదితరులు టిడిపి నేత ఏసేపు ఇంటికి వెళ్లి పరామర్శించారు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం చేయించుకుని పార్టీ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు టిడిపి నాయకులంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

గ్రామీణ ప్రాంతాలకు చెత్త సేకరణ

ఆత్మకూరు, మార్చి 6, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలలో చెత్త సేకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ఆత్మకూరు మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణ చేసే ట్రై సైకిలను పంచాయతీ డెవలప్మెంట్ అధికారులకు అప్పగించడం జరిగిందని ఆత్మకూరు మండలం డిప్యూటీ ఎంపీడీవో బాలు నాయక్, సూపరిండెంట్ సయ్యద్ ఉమర్ భాష ల ఆధ్వర్యంలో పంచాయతీ డెవలప్మెంట్ అధికారులకు ట్రై సైకిల్ లో చెత్త ప్లాస్టిక్ డబ్బాలను అందించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు స్వచ్ఛభారత్ కింద గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే అధికారుల ఆశయమని అన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలకు వేసవికాలంలో కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని అన్నారు ఈ ట్రై సైకిల్ ల ద్వారా చెత్తను సేకరించి గ్రామాలలో పారిశుద్ధ్య పనులే లక్ష్యంగా అధికార యంత్రాంగం ముందుకు వెళుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో కృష్ణాపురం గ్రామం పంచాయతీ డెవలప్మెంట్ అధికారిని నాగలక్ష్మి బైర్లుటి పంచాయతీ డెవలప్మెంట్ అధికారి ప్రహ్లాద లు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రశంసలు

ఆత్మకూరు, మార్చి 6, ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా పాటుపడుతున్న కర్నూలు సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల ఇంచార్జి ఆత్మకూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ అందిస్తున్న సేవలు అభినందనీయం మనీ ఆత్మకూరు జనసేన పార్టీ యువ నాయకులు మురహరి అరుణ్ కుమార్ ప్రదీప్ కుమారులు కళాశాల ప్రిన్సిపాల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం జనసేన పార్టీ యువ నాయకుడు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు డిగ్రీ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అధ్యాపకుల చేత నాణ్యమైన విద్య బోధన అందిస్తూ కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా ముందుకు వెళ్తున్న ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసులు సేవలు హర్షించదగ్గ విషయమని కొనియాడారు.

అంగన్వాడీల ఆరోగ్యంతోనే మెరుగైన సేవలు

మహానంది, మార్చి 6, ప్రభాతవార్త: అంగన్వాడీ కార్యకర్తలు ఆరోగ్యకరంగా ఉంటేనే మెరుగైన సేవలు అందిస్తారని మండల సూపర్‌వైజర్ తోట కవిత తెలిపారు. శుక్రవారం మహానంది మండల తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వడీ కార్యకర్తల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని ఆరోగ్యపరీక్షలు నిర్వహించామన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా పిల్లలు, గర్భిణిలు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంపద సృష్టించుకోవాలి - పీఎస్

మహానంది, మార్చి 6, ప్రభాతవార్త: గ్రామాల్లో పనికిరాని ప్లాస్టిక్ వ్యర్థాలతో సంపద సృష్టించుకోవాలి అని బుక్కాపురం పంచాయితీ సెక్రెటరీ నాగేంద్ర కోరారు. మహానంది మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో మూడవ శుక్రవారం సందర్భంగా స్వచ్ఛరథం వద్ద గ్రామస్థులకు ప్లాస్టిక్ వస్తువులకు సరుకులు అందజేశారు. ఉప సర్పంచ్ పోక ఉశేని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్వచ్ఛరథం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఏపీ రెసిడెన్షియల్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు విద్య, మార్చి 6, ప్రభాతవార్త: కర్నూలు జిల్లాలోని పంచలింగాల గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఐదవతరగతిలో ఉన్న 80 సీట్లు మరియు 6వ తరగతిలో మిగిలి ఉన్న సీట్ల ప్రవేశానికి అర్హులైన మైనార్టీ బాలికల నుండి అన్‌లైన్‌లో ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ భారతి సీత తెలిపారు. మార్చి 31లోపు హెచ్‌టిటిపిఎస్://ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా అన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తుదారులకు ఏప్రిల్ 24న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలపారు. మరిన్ని వివరాలకు 8712625070 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని ఆమె సూచించారు.

రుద్రవరంలో పారిశుద్ధ్య పనులు

రుద్రవరం, మార్చి 6, ప్రభాతవార్త: రుద్రవరం మేజర్ పంచాయితీలో ప్రజల ఆరోగ్యం దృష్టిలో వుంచుకొని పారిశుద్ధ్య పనులను చేపట్టినట్లు ఇంచార్జీ కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మెయిన్ వీధుల్లో ఫారెస్టు వెళ్లె బంగ్లా రస్తాలో మరియు అప్పనపల్లె గ్రామానికి వెళ్లె రహదారిలో ఉన్నటువంటి చెత్తను తొలగించి గుంతల్లో పూడిక తీయించి వాటిని గ్రామ వెలుపలకు మళ్లించినట్లు వారు తెలిపారు. గ్రామంలో ప్రజల ఆరోగ్యంపై పారిశుద్ధ్య పనుల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. అలాగే ప్రజలు కూడ పంచాయితీ అధికారులకు సహకరించి చెత్తా చెదారంను డస్ట్ బాక్స్‌ల్లో వేయాలన్నారు. పారిశుద్ధ్యపనుల్లో పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన శుద్ధజలాన్ని ప్రజలకు అందించాలి

రుద్రవరం, మార్చి 6, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరంలోని మినరల్ వాటర్ ప్లాంట్‌ల యజమానులు నాణ్యతతో కూడిన శుద్ధజలాన్ని ప్రజలకు అందించాలని తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆళ్లగడ్డ రోడ్డులో వెంకటేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్ శివాలయం వద్ద జంబులమ్మ మినరల్ వాటర్ ఫారెస్టు ఆఫీసు సమీపంలో గల జిపి మినరల్ వాటర్ ప్లాంట్‌లను తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న మినరల్ నీటి శుద్ధి విషయంలో ప్లాంట్ యజమానులు అత్యంత జాగ్రత్త వహించాలని ఆయన వారికి సూచించారు. ప్లాంట్‌లల్లోని పిల్లర్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని నీటిలోని పిడిఎస్ స్థాయిని ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల మేరకు నిర్వహించాలని వారికి ఆదేశించారు. ప్లాంట్‌ల అవరణానిన అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాటర్ క్యాన్లను శుభ్రపరిచే విషయంలో అశ్రద్ధ వహించరాదన్నారు. ఈనిబంధనలు అతిక్రమిస్తే అటువంటి వాటర్ ప్లాంట్‌ల యజమానులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వారినిహెచ్చరించారు. విఆర్వో సంజీవరెడ్డి తదితరులున్నారు.

బీజేవైఎం నాయకులపై కేసు నమోదు చేయకపోవ్వడ ఆంతర్యం ఏమిటి ?

ఆత్మకూరు, మార్చి 6, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పైన దాడి చేసిన బీజేవైఎం నాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు కే బాబురావు డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాబురావు మాట్లాడుతూ ఢిల్లీలో ఏఐ సమ్మిట్ లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఏదో చేశారని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి చేయడం భావ్యం కాదని, నిరసన తెలుపుకోండి కానీ దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ దాడులు చేయడం ఏమిటని, ప్రభుత్వం మీదే కదా అని ప్రశ్నించారు. దాడులు చేయడం ఎంత అవివేకమో ఒకసారి ఆలోచించండని తప్పులు చేస్తే మీ ప్రభుత్వమే కదా కేసులు పెట్టుకోండి కానీ ఇలా దాడులు చేయడం సమంజసం కాదని కాంగ్రెస్ అగ్ర నాయకుల పైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపైన ఎన్నో అక్రమ కేసులు పెట్టారని కేసులు పెట్టడం మీకు కొత్త కాదని, ఈ సంఘటనలో జరిగిన దానికి కేసులు పెట్టుకోండి కానీ ఇలా దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. బీజేవైఎం నాయకులకు ఒకటే చెబుతున్నామని సత్ప్రవర్తనతో చేయాలని న్యాయం కోసం పోరాడాలని కానీ ఇలా రౌడీయిజం చేయడం సమంజసం కాదని కాంగ్రెస్ వారిని చొక్కాలు విప్పి కొడతామని అన్నారని, ఆ నాయకులకు ఒకటే ప్రశ్న మీకు దమ్ము ధైర్యం ఉంటే ఎక్కడికి రావాలో చెప్పాలని ఎక్కడికైనా సిద్ధంగా ఉన్నామని. మీ ప్రభుత్వమే కదా ఢిల్లీలో జరిగిన సంఘటనకు కేసులు పెట్టుకోవాలని కానీ కర్నూలు, అనంతపురం, విజయవాడ కార్యాలయాల పైన దాడులు జరపడం సమంజసం కాదని గతంలో ఎన్నడూ ఇలాంటి దాడులు జరగలేదని ఫ్లెక్సీలను కత్తులతో చింపుతారా అని ప్రశ్నించారు. ఈ విధంగా చేయమని మీ నాయకులు ఎవరైనా చెప్పారా అని ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేయమని ఎవరు చెప్పారని మీ అభివేకంతో చేస్తున్నారని క్రూరమైన మనసుతో చేస్తున్నారని మా జిల్లా అధ్యక్షులు క్రాంతి నాయుడు ఒక రోజు ముందే పోలీసులకు, జిల్లా ఎస్పీ కు తెలియజేశారని ఆఫీసుకు రక్షణ కల్పించాలని కంప్లైంట్ ఇచ్చారని. పోలీసు వారు రక్షణగా వచ్చారని కానీ పోలీసు వారి సమక్షంలోనే ఇలా దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని 14 రోజులైనా ఇంతవరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని నమోదు చేయకపోవడానికి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కనుక దోషులను త్వరగా అరెస్టు చేసి శిక్షించాలని ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఈ సంఘటనపై రాజీ పడే ప్రసక్తే లేదని, రాజీ కావాలని రాయబారాలు పంపుతున్నారని కానీ నిందితులకు శిక్ష పడే వరకు రాజీ అయ్యే ప్రసక్తే లేదని చట్టం దృష్టిలో అందరూ సమానమే అని బాబు రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు, కోడుమూరు కోఆర్డినేటర్లు యం ఖాసిం వలి, అనంతరత్నం మాదిగ, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, డిసిసి మాజీ సెక్రెటరీ వెల్దుర్తి శేషయ్య, షేక్ రిజ్వాన్ మొదలగు వారు పాల్గొన్నారు.

క్వాంటం కంప్యూటరింగ్‌పై జాతీయస్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

కర్నూలు విద్య, మార్చి 6, ప్రభాతవార్త: క్లస్టర్ విశ్వవిద్యాలయం కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలోని భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ఐదు రోజుల పాటు క్వాంటం కంప్యూటరింగ్ పునాదుల నుండి అల్గారిథమ్స్ మరియు హ్యాండ్స్-ఆన్ ఇంప్లిమెంటేషన్ వరకు అంశంపై జాతీయస్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం కానుంది. భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం స్టార్ కళాశాల స్కీమ్ కింద ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ ఎం శారద తెలిపారు. కళాశాలలోని అసెంబ్లీ హాల్ మరియు వర్చువల్ ల్యాబ్ వేదికగా ఈసదస్సు జరగనుంది. కార్యక్రమ ప్రధాన ఉద్దేశం ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొననున్నారు.

క్వాంటం మెటీరియల్స్ ఫండమెంటల్స్ అండ్ అప్లికేషన్స్‌పై రెండురోజుల వర్కుషాపు

కర్నూలు విద్య, మార్చి 6, ప్రభాతవార్త: క్వాంటం మెటీరియల్స్ ఫండమెంటల్స్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై రెండు రోజుల పాటు వర్కుషాపు నిర్వహిస్తున్నారు. ఈవర్కు షాపును డిపార్టుమెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఇండియా) నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ మద్దతుతో నడుస్తున్న కోర్ రీసెర్చ్ గ్రాంట్ ప్రాజెక్టులో భాగంగా సైంటిఫిక్ సోషల్ రెస్పాన్సిబిలిటి కార్యక్రమం కింద నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమం ద్వారా సమీపంలోని కళాశాలలు, విద్యాసంస్థలు అధ్యాపకులు, పరిశోధకులను ఒకేవేదికపైకి తీసకువచ్చి క్వాంటం మెటీరియల్స్ రంగంలో ఇటీవల జరిగిన అభివృద్ధులు మరియు భవిష్యత్తు సాంకేతిక వినియోగాలపై చర్చించేందుకు అవకాశం కల్పించనున్నారు. వర్కుషాపు సమన్వయకర్త డా.పవన్ ప్రకాష్ మాధురి మాట్లాడుతూ ఈకార్యక్రమం ద్వారా ఐఐఐటిడిఎం కర్నూలు పరిశోధన సహకారాన్ని మరియు శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో తన కట్టుబాటు మరోసారి ప్రతిబింబిస్తుందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ రిజిస్ట్రార్ డా.జె కృష్ణయ్య హాజరుకానున్నారు.

ఇంటిపన్నులు సకాలంలో చెల్లించాలి

కొత్లపల్లి, మార్చి 6, ప్రభాతవార్త: ఇంటిపన్నులు సకాలంలో చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎంపీడివో మేరి తెలిపారు. ఆమె శుక్రవారం మండల పరిధిలోని కొత్లపల్లిలో జరుగుతున్న ఇంటిపన్ను వసూలు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటిపన్నులు సకాలంఓల చెలి ంచి గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని గ్రామాల్లో కొళాయి, ఇంటిపన్నులు సకాలంలో చెల్లించేందుకు ప్రజలకు అవగాహన కలి ్పంచారు. నిర్ణిత గడువులోపు ప్రతిఒక్కరు ఇంటిపన్ను, కొళాయి పన్నులు చెల్లించాలని ఆమె ప్రజలను కోరారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ చిన్నస్వామి, మహిళా పోలీస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొలిమిగుండ్ల, మార్చి 6, ప్రభాతవార్త: మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మాదినేని పుల్లయ్య కుమారుడు మాదవ రాయుడు (53) కోటపాడు గ్రామంలో మిరపకాయల వ్యాపారం ముగించుకొని గత 5న రాత్రి కోటపాడు నుండి టివిఎస్ఎక్స్ఎల్ ఏపీ21బివై 5303 నంబరు గల స్కూటర్‌పై ఇంటికి వస్తుండగా తిమ్మనాయినిపేట జంక్షన్ వద్ద చీకటిలో అక్కడున్న మట్టిదిబ్బ సరిగా కనపడకపోయే సరికి స్కూటర్ మట్టిదిబ్బకు తగిలి స్కూటరు నుండి కిందపడి చనిపోవడం జరిగింది. మృతుని కూతురు మాదినేని కస్తూరి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొలిమిగుండ్ల, మార్చి 6, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామానికి చెందిన మాండ్ల నడిపి కంబన్న కుమారుడు ఎం రామన్న (78) అనే వ్యక్తి మార్చి 3 సరస్వతి స్కూల్ వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఏపీ40ఎఫ్ఎన్ 6112 నంబర్ గల స్కార్పియో వాహనం తగిలి కిందపడి తలకు గాయం కాగ కర్నూలు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మార్చి 5 చనిపోవడం జరిగింది, మృతుని కుమారుడు శుక్రవారం కొలిమి గుండ్ల పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదుచేయగా కేసునమెదుచేసినట్లు కొలిమిగుండ్లపోలీసులు తెలిపారు.

పేదవారికి ఇళ్ళస్థలాలు కేటాయించాలి

- ప్రజాపోరాటాల కోసం సిపిఐ విరాళాల సేకరణ

బేతంచెర్ల, మార్చి 6, ప్రభాతవార్త: రాష్ట్రంలో పేద ప్రజలకు సొంత ఇంటి కలను నేరవేర్చేవిధంగా పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ఇంటి స్థలాలను కేటాయించాలని సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ సహాయ కార్యదర్శి తాలూక తిరుమలేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర సిపిఐ కమిటీ పిలుపు మేరకు ప్రజా ఉద్యమాల కోసం విరాళాల సేకరణ చేపట్టినట్లు వారు తెలిపారు. వర్తక వాణిజ్య కేంద్రాలతో పాటు ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా విరాళాలు సేకరిస్తున్నట్లు వారు తెలిపారు. వారితో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మరింత మెరుగైన సేవలు అందించాలి

బేతంచెర్ల, మార్చి 6, ప్రభాతవార్త: ప్రభుత్వం చేపట్టిన వైద్యసేవలను మరింత మెరుగైన విధంగా అందించాలని శేషారెడ్డి కమ్యూనిటి హెల్త్ సెంటర్ వైద్యసిబ్బందిని డిసిహెచ్‌వో లలిత అదేశించారు. శుక్రవారం ఆమె వైద్యశాలను తనిఖీచేశారు. ఇందులో భాగంగా కాన్పులవార్డు ఇతర వార్డులను పరిశీలించడంతో పాటు రిజిస్టర్‌లను తనిఖీచేశారు. అనంతరం మాట్లాడుతూ వైద్యశాల పరిసరాలను మరింత శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే అన్ని వేళల ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అదేశించారు. ఆమెతో పాటు వైద్యురాలు సాగరిక, ఇతర వైద్యులు ఉన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

బేతంచెర్ల, మార్చి 6, ప్రభాతవార్త: బనగానపల్లె వెళ్లు రహదారిలోని ఆంజనేయస్వామి గుడిసమీపంలో శుక్రవారం విద్యుత్ తీగల వైర్లు తెగిపడి మంటలు చెలరేగిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది. గోర్లగుట్ట గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ బోరు కోసం రహదారి ఒకవైపు నుండి మరోవైపు విద్యుత్ సరఫరా తీసుకున్నారు.గత కొంతకాలంగా సంబంధిత రైతు విద్యుత్‌ను వినియోగించుకోకపోగా శుక్రవారం సంబంధిత వైరు 11 కెవి వైర్లపై తెగిపడడంతో భారీ మంటలు చెలరేగాయి. రహదారిపై వెళ్తున్న వాహనదారులు అప్రమత్తం అవ్వడంతో పెను ప్రమాదం తప్పింది.

మహిళలు ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి

- డాక్టర్ అనిల్‌కుమార్ : తల్లి పిల్లలకు మొదటి గురువు - ఎంఈఓ సుభాన్

పగిడ్యాల, మార్చి 6,ప్రభాతవార్త : మహిళలు ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలనీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు.స్థానిక స్త్రీశక్తిభవనంలో ఏపిఎం కళావతి అధ్వర్యంలో ఆహారం, పోషణ, ఆరోగ్యం, పరిశుభ్రత (ఎఫ్ఎన్ డబ్ల్యూహెచ్)పై శుక్రవారం రెండవ రోజు ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రదత తప్పనిసరిగా పాటించడంతోపాటు ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. అనారోగ్యాలకు గురైనప్పుడు తప్పనిసరిగా ఆసుపత్రిని సంప్రదించాలనీ, ఆసుపత్రిలో అన్నిరకాల మందులు అందుబాట్లో ఉన్నాయనీ డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. ఎంఈఓ పి.సుభాన్ మాట్లాడుతూ తల్లి పిల్లలకు మొదటి గురువనీ చిన్నప్పటి నండి పిల్లలను సక్రమంగా నడవడికతోపాటు క్రమశిక్షణ నేర్పించాలన్నారు. ముఖ్యంగా నైతిక విలువలు నేర్పించాలనీ, పిల్లపట్ల బేదబావం నేర్పించరాదనీ, ఆడపిల్లైనా మొగపిల్లవాడైన సమానంగా సూడాలనీ ఎంఈఓ పి.సుభాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, ఏపిఎం కళావతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రభావతి సిసిలు, మండల మహిళా సామాఖ్యా కమిటీ సభ్యురాళ్లు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

అశోకా సాచి-2026 మహిళా అవార్డులు

: వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 17 మంది మహిళలకు అవార్డులు : అశోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అశోకా మహిళా కళాశాలలో కార్యక్రమం

కర్నూలు, మార్చి 6, ప్రభాతవార్త : అశోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అశోకా సాచి-2026 మహిళా అవార్డులు" పేరుతో సమాజంలోని వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న మహిళలను గుర్తించి గౌరవించే కార్యక్రమం గురువారం సాయంత్రం దుపాడు సమీపంలోని అశోకా మహిళా కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. సామాజిక సేవ, విద్య, వైద్య సేవలు, వ్యాపారం, కళలు, వ్యవసాయం, ఫ్యాషన్ టెక్నాలజీ వంటి విభిన్న రంగాల్లో విశేష కృషి చేస్తున్న మహిళల నుంచి గత వారం దరఖాస్తులను ఆహ్వానించగా, పెద్ద ఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన మహిళలను ఎంపిక చేశారు. అవార్డుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన జ్యూరీ కమిటీలో డా. జయంతి (ప్రఖ్యాత గైనకాలజిస్టు, జెజె హాస్పిటల్ వ్యవస్థాపకురాలు - హైదరాబాద్), స్వప్న సుందరి (సుమన్ టీవీ లైఫ్ స్టైల్ సీఈఓ), విషా ఫెర్రర్ (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ మహిళా అభివృద్ధి విభాగం డైరెక్టర్) సభ్యులుగా వ్యవహరించారు. వారి పరిశీలన అనంతరం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న 17 మంది మహిళలను "అశోకా సాచి-2026" అవార్డులకు ఎంపిక చేశారు. అవార్డు గ్రహీతల్లో పి. నిర్మలమ్మ (లా), రాధమ్మ (ఎంట్రప్రెన్యూర్), డా. హెచ్. అక్తర్ భాను (ఎడ్యుకేషన్), బిందు ఎన్. షా (ఎన్.జి.ఓ), డా. ఎం. పార్వతి (డాక్టర్), మనుమాల చిన్న అక్కమ్మ (ఎంట్రప్రెన్యూర్), పోలిమేర శ్రీనిధి (ఆర్కిటెక్ట్), బొమ్మిశెట్టి భానుమతి (ఫార్మింగ్), కె. ప్రవల్లిక (సోషల్ మీడియా), పి. శోభారాణి (ఫ్యాషన్ టెక్నాలజీ), డా. శ్వేత వాసు బుర్రి (డాక్టర్), రుజుతా ఎం. సలోట్ (డిజైన్ ఎంట్రప్రెన్యూర్), కె. కృష్ణ సమీర (అడ్మినిస్ట్రేషన్), దువ్వూరు మంజులా దేవి (స్పోర్ట్స్), నిత్య శ్రీరామ (ఆర్ట్స్), డా. నెట్టూరు విజయలక్ష్మి (క్లాసికల్ డ్యాన్సర్), జి. వినుత (ఎడ్యుకేషన్) ఉన్నారు. ఈ సందర్భంగా జ్యూరీ సభ్యులు మాట్లాడుతూ మహిళల కృషిని గుర్తించి గౌరవించడం ద్వారా యువతకు ప్రేరణ కలుగుతుందని తెలిపారు. అవార్డు గ్రహీతలు తమ అనుభవాలను పంచుకుంటూ యువ విద్యార్థినులు ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అశోకా ఫౌండేషన్ అధ్యక్షుడు అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న మహిళలను గుర్తించి ప్రోత్సహించడమే అశోకా సాచి" కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. మహిళల సాధికారతకు విద్యతో పాటు ఇటువంటి వేదికలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలకు సత్కారాలు చేసి అశోకా సాచి-2026 మహిళా అవార్డులు అందజేశారు. అనంతరం అశోకా గ్రూప్ సీఈఓ డా. హరీష్ కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. సన్మానిత మహిళల ప్రేరణాత్మక జీవిత ప్రయాణాలు విద్యార్థినులు మరియు హాజరైన మహిళలకు స్ఫూర్తినిచ్చాయి.

పాండు రంగస్వామి ఉత్సవ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్‌ల నియమాపకము

కోవెలకుంట్ల, మార్చి 6,ప్రభాతవార్త : కోవెలకుంట్ల పట్టణ ప్రజల అరాధ్య దైవమైన శ్రీపాండురంగస్వామి అలయ ఉత్సవ కమిటి చైర్మన్‌గా గుద్దేటిచిన్న వెంకటసుబ్బారెడ్డి, వైస్ చైర్మన్‌లుగా కర్రిమద్దెల నాగేంద్ర బాబులను నియ మిస్తు రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడుడుల, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అదేశాలు జారీ చేశారు. ఈ ఉత్సవ కమిటి చైర్మన్, వౌస్ చైర్మన్‌లుగా చిన్నవెంకటసుబ్బారెడ్డి, నాగేంద్రబాబులు రెండవ సంవత్సరము ఎన్నిక అయ్యారు. వీరితో పాటు సభ్యులుగా బివిప్రసాదరెడ్డి, గద్దంనాగేశ్వం రెడ్డి, సింగారెడ్డి రాంమోహన్‌రెడ్డి, ఓబులపు వెంటకసుదర్శణరెడ్డి, వాసగిరి అమరనాద్, కె.నరసింహమూర్తి, కొమ్మురాజు, బోయరంగడు, తలారివేణుగోపాలనాయుడు, యం.మహేస్‌లను నియమించారు. వారి సార్థ్యంలో ఈ ఏడాది వైశాఖ మాసములో పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.

మత్తు పదార్థాలను విక్రయిస్తే చర్యలు తప్పవు..

అవుకు, మార్చి 6, ప్రభాతవార్త: దుకాణాల్లో, ఇళ్లల్లో, బయటి ప్రదేశాల్లో మత్తు పదార్థాలను విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ అశోక్ హెచ్చరించారు. వజ్రప్రహార్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయాన్నే స్థానిక ఎస్సై తన సిబ్బందితో కలిసి అవుకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్ ప్రదేశాలను సందర్శించి, కిరాణా దుకాణాలను తనిఖీ చేశారు. అదేవిధంగా అనుమానిత ఇల్లను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడితే బంగారు భవిష్యత్తు చినాభినమవుతుందని పేర్కొన్నారు. అలాగే యువతకు మత్తు పదార్థాలను విక్రయిస్తే అలాంటి దుకాణాలపై దుకాణ దారులపై చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు.

నిరాశ్రయులకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం..!

ఎమ్మిగనూరు క్రైం, మార్చి 06, ప్రభాతవార్త : ఎమ్మిగనూరు పట్టణం నందు మెప్మా, వేదాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహం2 నందు ఈరోజు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వర్ణలత నిరాశ్రయులందరికి వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని, వారికి మందులను ఇవ్వడం జరిగింది. ఇవే కాకుండా మిగితా ఏ ఆరోగ్య సమస్యలు ఉన్న కూడా మా దృష్టికి తీసుకొని వస్తే వారికి పూర్తి మొత్తంలో మందులను ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ స్వర్ణలత తెలియజేశారు. అదేవిధంగా వేదాస్ డైరెక్టర్ కే. సునీల్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి ఆరోగ్య సేవలు అందించడం మన సామాజిక బాధ్యత. నివాసం కోల్పోయిన కుటుంబాలకు, దిక్కు లేనివారికి అండగ ఉండి వారికి వైద్య సహాయంతో పాటు ఆరోగ్య అవగాహన కూడా అవసరం. ఇలాంటి శిబిరాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఆయుష్ శాఖ ద్వారా ఉచితంగా ఆయుర్వేద చికిత్స మరియు మందులు ఇవ్వడం జరుగుతుందని ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో వేదాస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కే. సునీల్ కుమార్ , మేనేజర్ ప్రభాకర్ , మరియు రాజు ,మెడికల్ స్టాఫ్ వినోద్ కుమార్, నిరాశ్రయులు మరియు తదితరులు కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

సాంఘిక సంక్షేమ సమస్యలను పరిష్కరించాలి



ఆదోనిలీగల్, మార్చి 06, ప్రభాతవార్త; సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో నెలకొన్న సమస్యలను పరిష్క రించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని ఎస్ఎఫ్ఐ పట్టణాధ్యక్ష కార్యదర్శులు సంజయ్, శశిధర్ తెలిపారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎంకు హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల ద్వారా పోస్టు కార్డు రాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు రూ.3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం సంక్షేమ హాస్టళ్లలో అభివృద్ధి కోసం నిధులు కేటాయించి మరమ్మతులు చేయించాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. నాయకులు రాజు, జగన్, మహేష్, ఈరన్న, శీను పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

హొళగుంద, మార్చి 06, ప్రభాతవార్త; మండలంలోని చిన్నహ్యాట గ్రామానికి చెందిన భీరప్ప(టీచర్) జ్ఞాపకార్థంగా ఐదవ సంవత్సరం ఈయన కుమారుడు జూనియర్ అసిస్టెంట్ బసవ, నాగేంద్ర చలివేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బసవ మాట్లాడుతూ హొళగుందలోని వాల్మీకి సర్కిల్ దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంతోమంది ప్రయాణికులు, విద్యార్థులు వివిధ పనుల నిమిత్తం మండలకేంద్రానికి వస్తుంటారని, వారికి చలివేంద్రం నీరు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, జీఎస్‌డబ్ల్యూఎస్ ప్రకాశం, టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య, ఎంపీపీ తనయుడు ఈసా, జనసేన మండల కన్వీనర్ అశోక్, కన్వీనర్ కౌడికి రాజు, గౌరవాధ్యక్షుడు రంగన్న, ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి మల్లయ్య, తాలూకా మాదాసి కురువ మండల సలహాదారుడు డా.రామాంజనేయులు, మండలాధ్యక్షులు పంపాపతి, సాయిభేష్, కానిస్టేబుల్ సంజీవ్, సమ్మతగేరి మంజు, శీను, సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు, ఎల్లప్ప, ఆంజనేయ, నాగరాజు, సుధ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

8న శ్రీ చక్ర హాస్పిటల్ వారిచే ఉచిత గుండె, కంటి వైద్యశిబిరం

గడివేముల, మార్చి 06, ప్రభాతవార్త; మండలకేంద్రమైన గడివేములోని శ్రీ పంచముఖీ ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న ఎంపీపీ పాఠశాలలో ఈనెల 8వ తేదీన శ్రీ అభయాంజనేయస్వామి భారత్ గ్యాస్ వారి ఆధ్వర్యంలో కర్నూలు శ్రీ చక్ర హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత గుండె మరియు కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ అభయ ఆంజనేయస్వామి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ (గడివేముల) కదిరికోట రవి కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ క్యాంపులో దాదాపు రూ.3500 విలువ చేసే పరీక్షలు పూర్తిగా ఉచితమని తెలిపారు. బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో, కంటి పరీక్షలు ఉచితమన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎం.విజయ్‌కుమార్‌రెడ్డి ఎం.ఎస్. (ఆర్థో), డా.మహమ్మద్‌అలీ, డా.ఎ.ప్రదీప్‌కుమార్ పాల్గొని రోగులకు వైద్యసేవలు అందిస్తారన్నారు. వైద్యశిబిరానికి వచ్చే రోగులు తప్పనిసరిగా హెల్త్ కార్డు లేదా ఆరోగ్యశ్రీ కార్డు లేదా ఆధార్‌కార్డును వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 8143149562 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

అనుమానస్పద స్థితిలో యువకుడి మృతి

కోడుమూరు,మార్చి 6, ప్రభాతవార్త : కోడుమూరు పట్టణానికి చెందిన కెంచుగుండు వీరేష్ (25) అనే యువకుడు శుక్రవారం పట్టణ శివారులో ఉన్న బావిలో మృత దేహం లభ్యమైంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరి బావిలో లభ్యమైన మృత దేహాన్ని వెలికితీసి గుర్తించి వారి బంధువులకు సమాచారం అందించారు. అయితే గత రాత్రి తాను బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడని చెబుతూ అంతల్లోనే కొడుకు బావిలో శవమై తేలాడన్న విషయంపై తల్లీ సుశీలమ్మ బోరును విలపిస్తూ కన్నీమున్నీరుతో విలపించింది. అయితే బావిలో శవమైన వీరేష్ మృతి ప్రమావశాత్తా,ఆత్మహత్యానా అనే కోనంలో స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. కాగా మృతిని తండ్రీ గత ఏడాది క్రితం అనారోగ్యం మృతి చెందాడు. అప్పటి నుంచి కుటుంబ పోషిణ నిమ్మిత్తం తల్లీని,అక్కను పోషించుకునేందుకు పట్టణంలో బజ్జీల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇలాంటి దయనీయమైన స్థితిలో జీవనం సాగించే ఆ కుటుంబానికి కొడుకే పెద్దదిక్కుగా ఉన్నాడుకుంటే ఆ కొడుకే కానరాని లోకాలకు వెళ్లడంతో ఆ కుటుంబం శోకసంద్రమైంది. ఈ మేరకు కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టు మార్టం నిమ్మత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మృతిని కుటుంబాన్ని పరామర్శించిన తెలుగు తమ్ముళ్లు : కుటుంబాన్ని పోషించే కొడుకు వీరేష్ ప్రమాదవశాత్తు బావిలో చనిపోయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ అనుగొండ రామక్రిష్ణారెడ్డి,పట్టణ అధ్యక్షులు గంగాధర్‌నాయుడులు మృతుడు వీరేష్ కుటుంబాన్ని సందర్శించి సానుభూతి తెల్పి పరామర్శించారు. అనంతరం జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి. విష్ణువర్ధన్‌రెడ్డి మృతిని తల్లీ సుశీలమ్మకు మట్టి ఖర్చులకు గాను ఐదు వేల రూపాయలను అందించిన సహాయాన్ని టీడీపీ నాయకులు అందించారు.

పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత లక్ష్యం చేసుకోవాలి..

: పదో తరగతి వందరోజుల ప్రణాళిక ప్రత్యేక అధికారి వేణుగోపాల్..

కోసిగి, మార్చి 6, ప్రభాతవార్త : విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించడం కోసం ప్రతి ఉపాధ్యాయుడు లక్ష్యం చేసుకోవాలని పదో తరగతి వందరోజుల ప్రణాళిక ప్రత్యేక అధికారి, తహశీల్దార్ వేణుగోపాల్ ఉపాధ్యాయులను కోరారు.. శుక్రవారం కోసిగిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష సమావేశంను నిర వ్వహించారు.. పాఠశాల హెచ్ఎం, ఎంఈవో-2 శ్రీనివాసులు, ఇంచార్జ్ హెచ్ఎం. రమేష్‌ల ఆధ్వర్యంలో పాఠశాలలో ఉపాధ్యాయులతో చర్చ గోష్టిని నిర్వహించారు..అనంతరం సబ్జెక్టు ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి విద్యార్థుల పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని కోరారు..ముఖ్యంగా క్రమం తప్పకుండ తప్పని సరిగా పరీక్షలను నిర్వ హించి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను కనిపెట్టాలన్నారు.. ఇక విద్యార్థులు నిరంతరం చదువుతుండడం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెంపొందుతుందన్నారు.. సెమీ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి కూడా మెరుగైన చదువు లభించేలా చేసేందుకు కృషి చేయాలని సూచించారు.. వందరోజుల ప్రణాళికలో భాగంగా ఇక మిగిలిన పదిరోజుల పాటు ఎంతో శ్రద్ధతో విద్యార్థుల పట్ల శ్రద్ధను కనపరిచి శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.. పదో తరగతి పరీక్షలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఈ పరీక్షలపై ప్రత్యేకమైన దృష్టి సారించి, రాష్ట్రంలోని పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.. ఈ సమావేశంలో పాఠశాలలోని అన్ని సెబ్జెక్టుల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆరోగ్య పరీక్షలు..

కోసిగి, మార్చి 6, ప్రభాతవార్త : అంగన్‌వాడీ కార్యకర్తల ఆరోగ్య విషయంలో ప్రభుత్వం శ్రద్ధ చూపుతోంది.. ఇందులో భాగంగానే శుక్రవారం కోసిగిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన కార్యకర్తలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు..అంగన్‌వాడీ సూపర్ వైజర్లు భాగ్యలక్ష్మిబాయి, కాత్యాయినీల ఆధ్వర్యం లో అంగన్‌వాడీ కార్యకర్తలకు హెల్త్‌చెకప్ నిర్వహించారు..ప్రభుత్వపథకాలను సక్రమంగా అందించేందుకు అంగన్‌వాడీలను ప్రభుత్వం వాడుకుంటున్న నేపథ్యంలో వారి ఆరోగ్య విషయంలో శ్రద్ధను కనపర్చు తోందని తెలుస్తోంది.. కాగా ప్రస్తుతం అంగన్‌వాడీలకు సంబందించి రక్త పరీక్ష, బిపి, సుగర్‌లాంటి పరీక్షలను నిర్వహించారు..ప్రతి ఒక్క కార్యకర్త వ్యక్తిగత పరిశుభ్రత, సంపూర్ణ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వైద్యాధికారులు సూచించారు..

బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను విరాళంగా అందించిన సర్పంచ్

మద్దికెర, మార్చి 06, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెర సర్పంచ్ బండారు సుహాసిని గురువారంనాడు బాడీ ఫ్రీజర్ బాక్సును విరాళంగా అందించారు. అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అందించారు. మృతిచెందిన వారికి ఈ బాడీ ఫ్రీజర్ బాక్స్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మండలంలో కొరతగా ఉన్న బాడీ ఫ్రీజర్ సమస్యలు తెలుసుకుని సర్పంచ్ అందించడం పట్ల స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాల, మాదిగ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

దర్గాగా కబ్జా..అడిగేది ఎవరు..

- ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన యువకులు

మద్దికెర, మార్చి 06, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరలోని సాయినగర్‌లో కేవీఆర్ జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్‌కు ఆనుని ఉన్న పాత బురుజుల రోడ్డు దర్గాగా కబ్జా చేసినప్పటికీ అడిగే వారు ఎవరూ లేకపోయారని అక్కడున్న ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదే విషయంపై గత నెలలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకు గ్రామంలోని యువకులు ఫిర్యాదు చేసి ఆ స్థలాన్ని క్రీడా ప్రాంగణానికి కేటాయించాలని ఎమ్మెల్యేకు అర్జీ ఇవ్వడం జరిగింది. యువకుల ఆలోచన మంచిదే అయినప్పటికీ పట్టించుకునే వారే కరువయ్యారని యువకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత స్థలాన్ని కాపాడి క్రీడా ప్రాంగణానికి కేటాయించాలని వారు కోరుతున్నారు.

హోంగార్డుకు ఆర్థిక సాయం అందజేత

మంత్రాలయం, మార్చి 06, ప్రభాతవార్త; మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డు పనిచేసిన హెచ్‌జీ-364 ఖాజా మహబూబ్‌బాషా నెల రోజుల క్రితం గుండెపోటుకు గురై కర్నూలులోని మెడికోవర్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరాడు. ఆసుపత్రి వైద్యులు బైపాస్ సర్జరీ చేశారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం సీఐ పి.రామాంజులు, ఎస్ఐ మల్లికార్జున, మాధవరం ఎస్ఐ వై.విజయ్‌కుమార్‌లు సిబ్బందితో కలిసి స్వచ్ఛందంగా సేకరించిన రూ.2 లక్షలును శుక్రవారం బాధితుడికి అందించారు. బాధితుడి వైద్యానికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సీఐ తెలిపారు.

14న జాతీయ లోక్ అధాలత్

నందికొట్కూరు,మార్చి 6,ప్రభాతవార్త: ఈ నెల 14న జరిగే జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమం పై జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణంలో నందికొట్కూరు పోలీసు అధికారులు, బ్యాంక్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతు రాజీ అయ్యే సివిల్ మరియు క్రిమినల్ తగాదాలలో ఇరుపక్షాలతో మాట్లాడి రాజీ అయ్యే విధంగా కక్షిదారులకు అవగాహన కల్పించాలని, జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జడ్జి సూచించారు. రాజీ అయ్యే ఇరుపక్షాల కోసం ముందస్తు లోక్ ఆదాలత్ కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని , నందికొట్కూరు పరిసర ప్రాంతాలలోని కక్షిదారులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

హాస్టల్ సమస్యలు పరిష్కారించాలని పోస్ట్ కార్డు ఉద్యమం

నంద్యాల హాస్పటల్,మార్చి 6,ప్రభాతవార్త: సాంఘీక సంక్షేమ, గిరిజన, మరియు వెనుకబడిన హాస్టళ్ళలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని కోరుతు ఎస్.ఎఫ్.ఐ. ఆధవ్యంలో విద్యార్థులు పోస్ట్‌కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుదీర్‌కుమార్, జిల్లా ప్రదాన కార్యదర్శి ఎం.ఆర్.నాయక్‌మాట్లాడుఈతు ప్రస్తుతం పెరిగిన అనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు రూ.3 వేలకు పెంచాలని, హాస్టళ్ళలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాలలో నడుస్తున్న హాస్టళ్లకు సొంత భవనాలు కట్టాలని తదితర డిమాండ్లతో కూడిన పోస్టు కార్డులను రాసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా4 చంద్రబాబునాయుడుకు పంపించడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార , విజయ్, తాహిర్ తదితరులు పాల్గొన్నారు.

యువ స్పంధన సేవలు బేష్

పత్తికొండ,మార్చి 6,ప్రభాతవార్త: పట్టణంలోని యువ స్పందన సేవలు అభినందనీయమని రిటైర్డ్ కడప రీజినల్ డైరెక్టర్ డాక్టర్.రాజేశ్వరి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తేరు బజారు నందు ఉన్న యువస్పందన స్టడీ సర్కిల్‌ను రిటైర్డ్ ఆర్జేడీ మరియు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కలాశాల మాజీ ప్రిన్సిపాల్ డా4.రాజేశ్వరీ సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతు యువస్పందన సంస్థ గత పదేళ్లుగా విద్య వైద్యంమరియు పర్యావరణ రంగాలలో నిస్వార్థంగా 100 పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఈ స్టడీ సర్కిల్ ఎ వరప్రసాదమన్నారు. విద్యార్తులు కేవలం చదువుకే పరిమితం కాకుండా పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునే ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని ఆమె సూచించారు. సంస్థ చేస్తున్న విశేష కృషికి తన వంతుగా రూ.10 వేలు ఆర్తిక సహాయ నగదును అందజేశారు.అనంతరం సభ్యులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీడీ కన్నయ్య. యువ స్పందన సభ్యులు ఉపాధ్యక్షులు లక్ష్మణ్. సెక్రటరీ నాగరాజ్, డిగ్రీ కళాశాల పూర్వపు విద్యార్థులు రమేష్, లోక్‌నాథ్, శ్రీరాములు, మునినాయుడు, రాజేశ్వరి. ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

1008 పెన్నులచే శ్రీపంచముఖి వినాయకస్వామికి సహస్ర అర్చన

నందికొట్కూరు,మార్చి 6,ప్రభాతవార్త: విశ్వావసు నామ సంవత్సరం ఫాల్గుణ బహుళ చతుర్థి సందర్భంగా పట్టణంలోని శ్రీపంచముఖి వినాయకస్వామి కి ఆలయ ప్రధాన అర్చకులు జూలకంటి అనిల్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో 1008 పెన్నులతో సహాస్ర అర్చన నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారికి తెల్లవారుజామున పంచామృతాలు మరియు పండ్ల రసాలతో విశేష అభిషేకం చేశారు. విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించాలని, వారిలో మేధస్సు పెరగాలని స్వామివారికి కలముల అర్చన చేసి 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అందజేయబడుతాయని అర్చకులు తెలిపారు. భక్తుల సహాకారంతో లోక కల్యాణార్థం ఈ పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీపంచముఖ వినాయకస్వామి ఆశీస్సులతో విద్యార్థులకు మేలు జరగాలని అర్చకులు తెలిపారు. అర్చకులు శ్రీపతి రవిశర్మ, శిష్య బృందం పాల్గొన్నారు.

శ్రీశైలం కు పాదయాత్రగా వెళ్ళే భక్తులకు ఉచిత మెడికల్ క్యాంప్

ఆస్పరి,మార్చి 6,ప్రభాతవార్త : ఉగాది పండుగను పురస్కారించుకొని శ్రీశైలం కాలినడకన వెళ్ళే కర్ణాటక భక్తుల కోసం మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో ఆర్.ఎంపిజ డాక్టర్. రుద్రప్ప ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి సంవత్సరం ఉగాది పండుగకు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కాలినడకన వెళ్ళే భక్తుల కోసం 10 రోజులు మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. హోలుగుంద మండలం సమ్మతిగేరి గ్రామానికి చెందిన భక్తాదులు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సంచాయితీ సిబ్బంది పై దాడికి నిరసనగా పనులు నిలిపివేత

వెలుగోడు.మార్చి 6,ప్రభాతవార్త: వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీలో ఇంటి పన్ను వసూలు కోసం వెళ్లిన ఇబ్బందిపై పోలూరు మక్బూల్ అనే వ్యక్తి దురుషుగా మాట్లాడి దూసించాడని నిరసిస్తూ ఈ నెల 7వ తేదీ నుండి పారిశుధ్య పనులు నిలిపి వేస్తున్నట్లుగా సిబ్బంది తెలిపారు.శుక్రవారం పంచాయితీ కార్యాలయంలో కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మిద్దె ఇర్ఫాన్. పారిశుద్య కార్మీకుడు దాసరి శిఖామణి అనే సిబ్బంది ఇంటి పన్ను చెల్లించాలని కోరగా అతను ధురుసుగా ప్రవర్తించి అవమాన పరిచాడని దీనిపై వారు సర్పంచ్‌కు, సంభంధిత అధికారికి సమాచారం ఇచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే అతను తన పలుకుబడితో స్టేషన్ నుండి వెళ్ళిపోవడంపై గ్రామ పంచాయితీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధులను బహిష్కారిస్తున్నట్లు వారు తెలిపారు. సిబ్బందిని అవమానకరంగా మాట్లాడిన వ్యక్తపై వెంటనే కేసు నమోదు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.

ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పేరు విబిజి రామ్‌జి గా మార్పు - కోర్స్‌డైరెక్టర్ ఏసుదాసు

పగిడ్యాల, మార్చి 6, ప్రభాతవార్త : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ అజీవిక మిషన్‌గా ఏప్రిల్ 1వతేదీనుండి అమలవుతుందనీ శ్రామికుల కోర్స్ డైరెక్టర్ ఏసుదాసు అన్నారు. పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామ పంచాయతీలో శుక్రవారం ఏపిఓ మద్దిలేటి అధ్యక్షనత అవగాహన కార్యక్రమంలో డైరెక్టర్ ఏసుదాసు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరుమారినప్పటికిని వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ అజీవిక మిషన్ పథకం ద్వారా ఉపాధికూలీలకు 100రోజుల నుండి 125రోజులు పనిదినాలు పెంచడం జరిగిందన్నారు. అందరు కూడాను ఈ పథకాన్ని సది వ్వినియోగం చేసుకోవాలనీ ఆయన కోరారు. అనంతరం గ్రామంలో నిర్మించిన గోకులం షెడ్డును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మద్దిలేటి, టిఏలు గ్రామస్తులు పాల్గొన్నారు.

04 page 7_04 page 7.qxd 06-03-2026 PM 11:09 Page 1

దేశ సరిహద్దుల్లో సేవలు.. గ్రామంలో న్యాయం కోసం పడిగాపులు..!

: సీఆర్పీఎఫ్ జవానుకు భూసర్వేలో అన్యాయం, స్పందించని గ్రామ సర్వేయర్

ఎమ్మిగనూరు టౌన్, మార్చి06, ప్రభాత వార్త:
ఎమ్మిగనూరు మండల పరిధిలోని కలుగొట్ల గ్రామ పంచాయతి భూసర్వేలో జరిగిన తప్పిదం కారణంగా సీఆర్పీఎఫ్ జవాను ఇబ్బందులు పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. బనవాసి గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాను గోవిందు 2021 సంవత్సరంలో కలుగొట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 144/ఎ2 లో 0.50 సెంట్ల భూమిని కొనుగోలు చేశారు. సమగ్ర భూసర్వేలో ఆయన కొనుగోలు చేసిన భూమికి ఎల్పీఎం నంబర్ ఇవ్వకుండా, అదే భూమిలో ఇతరులకు ఎల్పీఎం నంబర్ కేటాయించ బడినట్లు తెలిసింది. ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామ సర్వేయర్ రంజిత్‌ను గోవిందు గత వారం రోజులుగా సంప్రదిస్తున్నప్పటికీ ఎలాంటి స్పందన లభించలేదని తెలిపారు. తాను కాశ్మీర్ సరిహద్దుల్లో సీఆర్పీఎఫ్ జవానుగావిధులు నిర్వహిస్తున్నాను. అధికారుల నుండి 20 రోజుల సెలవులో స్వగ్రామానికి పొలం పని నిమిత్తం వచ్చానని,ఇప్పటికే ఏడు రోజులు గడిచాయని అయితే సర్వేయర్ కు కలసి విషయము చెప్పానని ఈరోజు రేపు అని తిప్పుకుంటున్నాడని,కార్యాలయంలో కూడా సరిగా అందుబాటులో ఉండడం లేదని,పలుమార్లు ఫోన్ చేసిన ఎత్తడం లేదని వాపోయాడు.దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న తమలాంటి జవాన్ల సమస్యలకే స్పందన లేకపోతే సామాన్య రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం కావడం లేదని జవాను గోవిందు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తన భూమికి

సరైన విధంగా ఎల్పీఎం నంబర్ కేటాయించి న్యాయం చేయాలని కోరారు.

సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా : కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, హాస్పటల్ మార్చి 6 ప్రభాతవార్త :
ఈరోజు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఒక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడమే లక్ష్యంగా జిల్లాలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు పూర్తై 15వ ఏట అడుగుపెట్టే బాలికలకు ఈ టీకా వేస్తామని తెలిపారు. గార్డాసిల్4 టీకాను 0.5 మిల్లీ లీటర్ల మోతాదులో ఎడమ చేతికి ఇస్తారని చెప్పారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డు మరియు తల్లిదండ్రుల సమ్మతి పత్రం అవసరమన్నారు. టీకా కోసం యూవిన్ పోర్టల్ లేదా ప్రత్యక్ష

నమోదు ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. టీకా వేయించుకునే వారు ఆహారం తీసుకుని రావాలని, టీకా అనంతరం 30 నిమిషాలు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ సేవ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 19,704 మంది బాలికలకు టీకా వేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. భాస్కర్ రాజు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ, జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి డా. జాఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్ల కటాక్షాలతో ప్రజలు చల్లగా ఉండాలి

- మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

మంత్రాలయం, మార్చి 06, ప్రభాతవార్త:
మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామ ప్రజలు మారెమ్మ, లక్ష్మమ్మ, కొరవంజమ్మ, చౌడమ్మ కృపా కటాక్షాలతో చల్లగా ఉండాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో ఈ ముగ్గురు అమ్మవార్ల విగ్రహాల పున: ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల విగ్రహాలను మంగళ వాయిద్యాలు, మేళతాళాలతో ఊరేగించి ఆలయాల్లో ప్రతిష్టించారు. తరలివచ్చిన భక్తులకు గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కర్నూలు నర్సింగ్ కళాశాలకు బస్సు ప్రారంభం

కర్నూలు, హాస్పటల్ మార్చి 6: ప్రభాతవార్త :
ఈరోజు నర్సింగ్ కాలేజ్ ప్రాంగణంలో బస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి జిల్లాకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు. నగరంలోని కిసాన్ ఘాట్ వద్ద ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ఎంపీ నిధులతో మంజూరైన బస్సును ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి జెండా ఊపి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ఈ బస్సు ఉపయోగపడుతుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ క్లినికల్ శిక్షణ మరియు ఇతర విద్యా కార్యక్రమాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులకు ఈ బస్సు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. చంద్రశేఖర్, జిల్లా వైద్యాధికారి డా. భాస్కర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వేసవికి ముందస్తు ఉపశమన చర్యలు

- కూడళ్ళల్లో హరిత పందిర్లు, చలివేంద్రలు ఏర్పాటు
- నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, మార్చి 6, ప్రభాతవార్తః

ఉష్ణోగ్రత్తలు రోజు రోజుకు పెరుగుతున్న నేపధ్యంలో ఎండ నుంచి ప్రజలకు ఉపశమనం కల్గించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన నగరంలోని ప్రధాన కూడళ్ళల్లో ట్రాఫిక్‌పాయింట్ల వద్ద హరిత పందిర్లు ఏర్పాటు చేయాలన సూచించారు. చెక్ పోస్టు నుండి బళ్లారి చౌరస్తా వరకు ఉన్న ప్రధాన కూడళ్లు వెంకటరమణ కాలనీలో ట్రాఫిక్ పాయింట్లు నగరపాలక సంస్థ తాత్కాలి కాక్యాలయం వద్ద పార్కింగ్ ప్రదేశం వంటి చోట్ల హరిత పందిర్లు ఏర్పాటు చేయాలని అదేశించారు. అదేవిధంగా వేసవిలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాల ఏర్పాటుకు సైతం చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. కాన్ఫరెన్స్‌లో ఎస్ఈ రమణమూర్తి, డీఈలు ఏఈలు ఉన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

కౌతాళం, మార్చి 06, ప్రభాతవార్త:

మద్యం సేవించి ఆటో నడిపిన కౌతాళంకు చెందిన ఎస్.గోవింద్ అనే వ్యక్తికి ఆదోని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సుభాష్ ఏడు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు కౌతాళం సీఐ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జడ్జి సమక్షంలో హాజరుపరిస్తే జైలు శిక్ష తప్పదన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

మార్కెట్ యార్డులో.. రాజకీయం..!

: నెగ్గిన చైర్మన్.. హెడ్‌ఆఫీసుకి చేరిన సెక్రటరీ
నంద్యాల, మార్చి 6,ప్రభాతవార్త ప్రతినిధి :
నంద్యాల, మార్కెట్ యార్డులో రాజాకీయలు చకా చకా సాగడముతో చైర్మన్ సెక్రటరీ మద్య సాగిన వార్ ఎట్టకేలకు సెక్రటరీని అమరావతిలో ని హెడ్ ఆఫీసులో రిపోర్టు చేసుకోవాలని వ్యవసాయ మంత్రి అచ్చెమనాయుడు ఆపీసు నుండి సమాచారము వచ్చినట్లు తెలుస్తోంది. పూర్తి వివరలోకి వెల్లితే నంద్యాల మార్కెట్ యార్డు నందు టెక్కెలో రోడ్డు అనుకుని వరుపుగా షాపింగ్‌కాంప్లెక్సులు ఉన్నాయి, అయితే వాటిలో శిల్పా సహకారము వ్యవస్థ కొనసాగుతోంది. గత 10నుండి 15 సంవత్సరాలుగా శిల్పా మార్కెట్‌సంబందించిన షాపులుగా కొనసాగుతునే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో2024నుండి తెలుగు దేశం పార్టి అదికారము చేపట్టి నంద్యాల యంయల్ఏగా సీనియర్ నాయకుడయన్‌యండి ఫరూక్ గెలువడము అనంతరము మంత్రి పదవి కూడ చేపట్టారు.ఈవరం పరలో నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటికి చైర్మన్‌గా హరిబాబును మంత్రి సిఫార్సుతో ఎంపిక అయ్యారు. అనంతరము ప్రమాణ స్వీకారము చేయడము జరిగింది. అయితే అ వెంటనే శిల్పా సహాకార్ షాపులకు నోటీసు ఇవ్వాలని చైర్మన్ సెక్రటరీ కల్పనకు అదేశాలు జారీ చేసినట్లు సమాచారము. అయితే అమె స్వాభక్తి ప్రదర్శించి నోటు ఇవ్వకుండా మెడికల్ సెలవుల్లో వెళ్లడము జరిగింది. నాడు శిల్పా సహకారముతో తనకు పోస్టు వచ్చిందనే కృతజ్ఞతతో నోటీసు ఇవ్వకుండా మెడికల్ సెలవుల్లో వెళ్లడము జరిగిందని ప్రచారము.అనంతరము వేరొక యార్డుకు పంపగా అక్కడ అమెసు చేర్చుకోక పోవడముతో తిరిగినంద్యాలకు వచ్చిన రిపోర్టు చేసినట్ల తెలుస్తోంది. అయితే అమె వచ్చే లోపే చైర్మన్ హరిబాబు గతంలో అమె కూర్చొనే చాంబరును అయనచాంబరుగా మార్చుకున్నారు. అమయె వచ్చి జాయిన్ అయిన పిదప చాంబరు విషయంలో పెద్ద రచ్చరచ్చా అయింది. అయితే అసమయంలో సిక్రెట్ కెమెరా పెట్టి వీడియో తీయించారని అడియో, వీడియోలు సోషియల్ మీడియా, అన్ని చానల్సులో

ప్రసారము అయ్యాయి. దీనితో వాటి గురించి చైర్మన్ న్యాయశాఖ మంత్రి, యన్‌యండి ఫరూక్, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెమనాయుడు దృష్టి తీసుకుని వెల్లినట్లు సమాచారము. తెలుగు దేశం (కూటమి) ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలం గడిచిన కూడా ఇంకా వైసిపి నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే అరోపనలతో ఉన్నపలంగా అమరావతిలోని హెడ్ ఆపీసులో రిపోర్టు చేసుకోవాలని సెక్రటరీకి అదేశాలు అందినట్లు తెలుస్తోంది. ఇలా మార్కెట్ యార్డుతో రాజకీయాలతో చైర్మన్‌సెక్రటరీ మద్య రచ్చ రచ్చ పథాక స్థాయికి చేరడముతో చివరకు సెక్రటరీ హెడ్‌ఆఫీసులో రిపోర్టు చేసుకోన్నట్లు తెలుస్తోంది

పోలీసు-ప్రజల మధ్య.. సన్నిహితం ఉండాలి

- పోలీసు స్టేషన్‌లో బాలికలకు ఓపెన్ హౌస్..
- పోలీసు పనితీరు, స్టేషన్‌లో ఉండే వివిధ విభాగాలపై వివరణ..

కోసిగి, మార్చి 6, ప్రభాతవార్త :
సమాజంలో పోలీసు-ప్రజల మధ్య సన్నిహితం ఉండాలని, అప్పుడే శాంతి, భద్రతలకు విఘాతం కలుగకుండా ఉంటుందని, ముఖ్యంగా పోలీసుల పట్ల స్నేహభావం కలిగి ఉండాలని కోసిగి సర్కిల్ ఇన్స్ పెక్టర్ మంజునాథ్ అన్నారు..శుక్రవారం స్థానికబాలికల ఉన్న త పాఠశాలకు చెందిన పలువురు బాలికలకు ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా బాలికలను పోలీసు స్టేషన్‌కు ఆహ్వానించి పోలీసు శాఖ పనితీరు, పోలీసు స్టేషన్‌లో జరిగే విధులు,చట్టం, శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసుల పాత్ర గురించి సిఐ మంజునాథ్ వారికి తెలియజేసారు.. అంతేకాక విద్యార్థినీలతోస్నేహపూర్వకంగా మాట్లాడి పోలీసుల పట్ల వారి సందేహాలకు శాంతియుతంగా సమాధానాలు ఇచ్చి, స్టేషన్‌లో ఉన్న వివిధ విభాగాలనుచూపించి వారికి అవగాహన కల్పించారు.. అలాగే మహిళల భద్రత, వ్యక్తిగత రక్షణ, సైబర్ నేరాల నివారణ, మహిళలకు ఉన్న చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ సహాయకుల సేవల గురించి వివరించారు.. విద్యార్థినీలు ఎలాంటి సమస్యలు ఎదురైనా జంకకుండ వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో 100కు గాననీ, 112 నంబర్లకు కాల్ చేయాలన్నారు.ఈలాంటి పోలీసుస్టేషన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థినీలల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా పోలీసు-ప్రజల మధ్య సన్నిహితం కలిగేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో పోలీసు స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయునీలు, తదితరులు పాల్గొన్నారు..

తెర్నెకల్ గ్రామంలో జిల్లా అధికారులు పర్యటన

- పారిశుద్ధ్య పనులు, డ్రైనేజీ కాలువలు పరిశీలన
దేవనకొండ, మార్చి 06, ప్రభాతవార్త :
మండలంలోని తెర్నెకల్ గ్రామంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులను, డ్రైనేజీ కాలువలను జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య జిల్లా అధికారి సి.హెచ్.మనోహర్, డివిజన్ అధికారి మల్లికార్జున, ఎంపీడీఓ జ్యోతి పరిశీలించారు. గ్రామంలోని తెల్లవంకలోని కోళ్ల ఫారం లచుమమ్మ గుడి నుంచి పశువుల ఆసుపత్రి నుంచి ఉప్పర కల్వర్టు మాల వీధిలోని సమాధుల వరకు దాదాపు 1.5 కి.మీ. ఉన్న డ్రైనేజీ పరిశీలించారు. రూ.1.50 కోట్లతో ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. గ్రామంలో పెద్దలు, ప్రజలు, రాజకీయ నాయకులు అందరూ కలిసి తెల్లవంకలో ఉన్న ఇళ్లు, కాలువలపైన వేసిన కట్టలు ఎవరైతే ముందుకొచ్చారో వారందరితో మాట్లాడి వంకను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. వారందరితో మాట్లాడి వంకను సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ తీర్మానం ఇస్తే తాము పనులు మొదలు పెట్టడానికి ముందుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్, మండల ఏఈ మురళిమోహన్, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం

నంద్యాల, మార్చి 6, ప్రభాతవార్త ప్రతినిధిః
జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అదేశాల మేరకు నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటి విభాగ ఇన్‌స్పెక్టర్ వారి సిబ్బంది త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల అడిటోరియం నందు నంద్యాల సబ్ డివిజన్‌లోని జిఎంఎస్‌కే, డబ్ల్యు ఎంఎస్‌కేలకు సైబర్ భద్రత నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటి విభాగం ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ మాట్లాడుతూ మీ మొబైల్ ఫోన్‌లలో ఏ కొత్త లింకు మరియు ఏపీకే ఫైల్ వచ్చిన క్లిక్ చేయవద్దు. సైబర్ నేరాల నియంత్రణకు ముందుగా వ్యక్తిగత నియంత్రణ అవసరం. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి కొరకు ఉపయోగించాలి. మీ యొక్క వ్యక్తిగత సమాచారం పంచుకోరాదని ముఖ్యంగా బ్యాంకు ఖాతా నంబర్లు, ఓటిపి, పాస్వర్డు వ్యక్తిగత ఫోటోలు తదితర విషయాలను ఇతరులతో చెప్పుకోకపోవడం మంచిదన్నారు. మీ వాట్స్ యాప్‌లకు తెలియని నంబర్‌ల ద్వారా కాల్స్ మరియు మెసెజ్‌లు లింక్‌లు వచ్చినప్పుడు అప్రమత్తతతో వ్యమారించాలని పేర్కొన్నారు. ఈఅవగాహన కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్‌లతో పాటు సైబర్ క్రైమ్ టీమ్ సభ్యులు శ్రీనివాసులు, ఈశ్వర్, సోషల్ మీడియా టీం సభ్యులు అమీర్‌లు పాల్గొన్నారు.

మైపర్ ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

కర్నూలు విద్య, మార్చి 6, ప్రభాతవార్తః
కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు శుక్రవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈడ్రైవ్ నందు విర్కో బయోటెక్ కంపెనీ వారు ప్లేస్‌మెంట్స్ ఇంటర్వ్యూస్ కండక్టు చేసి విద్యార్థులను ఎంపిక చేసుకోవడం జరిగింది. ఈసందర భ్రంగా కంపెనీ యొక్క హెచ్ఆర్ మేనేజర్ రఘురామిరెడ్డి మరియు వారి సిబ్బంది విద్యార్థులను రిటర్న్ టెస్టు మరియు ఇంటర్వ్యూస్ కండక్టు చేయడం ద్వారా విద్యార్థులను ఎంపిక చేసి 30 మంది విద్యార్థులక అఫర్ లెటర్ అందజేయడం జరిగింది. ఈసందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ సెల్లా సతీష్, ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం రాజ్‌కుమార్, వైస్‌ప్రిన్సిపాల్ కాసర్ల సురేష్, ప్లాకల్టీ స్రవంతి, ట్రైనింగ్ అండ్ ప్రోగ్రామ్ అఫీసర్స్ ప్రశాంత్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుని తల్లిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బనగానపల్లె మార్చి 6 ప్రభాతవార్త :
అవుకు మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లం సుబ్రమణ్యం గారి తల్లి తల్లం సరస్వతమ్మ ఆరోగ్యం సరిగలేదన్న విషయాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కొన్నారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి కునుకుంట్ల రామన్న,మెట్టుపల్లి ఈశ్వరరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి కాంట్రాక్టర్ మద్దయ్య వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లుగా ఎంపికైన అభ్యర్థులకు మెడికల్ పరీక్షలు.

కర్నూలు హాస్పిటల్ మార్చ్ 6 ప్రభాతవార్త :
ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో జోన్ 4 కర్నూలు జోన్ కు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లుగా ఎంపిక కాబడిన 42 మంది అభ్యర్థులకు గాను ఈరోజు 20 మందికి కర్నూలు డిప్యూటీ కమిషనర్ శ్రీమతి. పి. శ్రీదేవి మరియు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఆర్. హనుమంతరావు సమక్షంలో ఈరోజు హాజరైన 20 మంది అభ్యర్థులకు రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ. జావిద్ మరియు వారి బృందము దేహదారుడ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో వివిధ రకాల వైద్య పరీక్షలునిర్వహించడం జరిగింది. మిగతా 22 మంది అభ్యర్థులకు గాను రేపు దేహదారుడ్య మరియు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో ఏ. ఇ ఎస్. లు రాజశేఖర్ గౌడ్ మరియు రామకృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్లు చంద్రహాస్ మరియు కె.ఆర్ రాజేంద్రప్రసాద్, లు పాల్గొన్నారు

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

మంత్రాలయం, మార్చి 06, ప్రభాతవార్త:
వాహనాల తనిఖీల్లో భాగంగా రాయచూరు నుంచి మంత్రాలయం మీదుగా బెంగళూరుకు వెళ్తున్న బస్సును ఆపి బస్సు డ్రైవర్ వి.శివశంకర్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేయగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయ్యిందని సీఐ రామానుజులు, ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. సదరు వ్యక్తిని ఎమ్మిగనూరు కోర్టులో హాజరు పరచగా జడ్జి సదరు వ్యక్తికి 15 రోజులు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు. ఎప్పటికప్పుడు రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి, మద్యంబాబుల ఆట కట్టిస్తామన్నారు.

గడప గడపకు సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి .

: రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.రామాంజనేయులు పిలుపు

కర్నూలు మార్చి 06 ప్రభాతవార్త ప్రతినిధి :
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూలు జిల్లా సమితి సభ్యుల సమావేశం నేడు కర్నూల్లోని సి.ఆర్.భవనం నందు కె. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. రామాంజనేయులు , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య ,ఆవుల శేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య హాజరై ప్రసంగించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సరిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటాల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలు తెలుసుకుని, ప్రజల నుండి విరాళాలను సేకరించడానికి గడపగడపకు సిపిఐ పేరుతో ప్రజల నుండి విరాళాలు సేకరించాలని కర్నూలు జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగు గడపగడపకు సిపిఐ కార్యక్రమా న్ని పార్టీ అన్ని స్థాయిలో ఉన్నటువంటి నాయకత్వం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ళీ. ము నేప్ప, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి భీమలింగప్ప, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం,నబి రసూల్,డి. రాజాసాహెబ్,కారుమంచి బి. రంగన్న జి.చంద్రశేఖర్ విరూపాక్షి జి.భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.